**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.29.04.2018.**

# <u>రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా బైక్‌ర్యాలీతో ట్రాఫిక్ నిబంధనల గురించి ప్రజలకు అవగాహన</u>

రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, రోడ్డు ప్రమాదాల నివారణ అదే విధంగా ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతపై వాహనచోదకులకు మరియు ప్రజలకు అవగాహన కలిగించడం ద్వారా ట్రాఫిక్ నియమాలు పాటించి క్రమశిక్షణ తీసుకురావాలనే ప్రయత్నంగా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలపై ది.29.04.2018న విజయవాడ ట్రాఫిక్ పోలీసులు బైక్ ర్యాలీ చేపట్టడం జరిగింది.

బందర్‌రోడ్డులోని ఆర్.టి.ఏ. కూడలి వద్ద విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణ ఐపిఎస్ గారు బైక్ ర్యాలీని ప్రారంభించడంతో పాటు ర్యాలీలో పాల్గొన్నారు. ఆర్.టి.ఏ. కూడలి వద్ద నుండి ప్రారంభమైన ఈ బైక్‌ర్యాలీ బందర్‌రోడ్డు మీదుగా పోలీస్ కంట్రోల్ రూమ్-ఏలూరు రోడ్డు-రామవరప్పాడు రింగ్ నుండి తిరిగి ఆర్.టి.ఏ. కూడలి వరకు కొనసాగింది.

ఈ బైక్ ర్యాలీలో ఇంఛార్జ్ ట్రాఫిక్ డి.సి.పి. శ్రీ టి.రామప్రసాదరావు గారు, ట్రాఫిక్ ఏ.డి.సి.పి శ్రీ టి.వి.నాగరాజు గారు, డీ.టి.సి. శ్రీ మీరా ప్రసాద్ గారు, ట్రాఫిక్ ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, ఎన్.జి.ఓ.లు ట్రాఫిక్ వార్డెన్‌లు మరియు ఆర్.టి.ఏ. శాఖ వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రహదారి భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అలాగే ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతకు సంబంధించిన ప్లకార్డులతో ప్రజలకు అవగాహన కలిగించడం జరిగింది.

ట్రాఫిక్ నియమాల గురించి మనకు తెలిసి కూడా అవి పాటించకపోవడం కారణంగా ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్నాయి. ట్రాఫిక్ అనే అంశం ప్రతి ఒక్కరికి సంబంధించిన విషయం కాబట్టి రోడ్డుపై ప్రయాణించే సమయంలో ప్రమాదం జరగదనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరిస్తూ, ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గుతాయి. ప్రమాదాలు జరిగిన అనంతరం బాధ పడేకంటె, ముందుగానే సురక్షిత డ్రైవింగ్ మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించాలి.

-- xx --